BHARATH SAMACHAR DIGITAL

4, నవంబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

జప్తి శివనూర్‌లో భూముల లీసర్వే





భారత్ సమాచార్, మెదక్ జిల్లా: భూముల సరిహద్దులను కచ్చితంగా గుర్తించి, రెవెన్యూ రికార్డుల్లో పారదర్శకత పెంచే లక్ష్యంతో నార్సింగి మండల పరిధిలోని జప్తి శివనూర్ గ్రామంలో అధికారులు భూముల లీసర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి వాటి హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను క్షుణ్ణంగా నమోదు చేశారు.

భూముల సరిహద్దుల గుర్తింపులో ఎలాంటి తప్పులకు తావులేకుండా, రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించేందుకు ఈ లీసర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించి నమోదు చేయడం వల్ల రికార్డుల్లో పారపాట్లను గుర్తించడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే భూ వివాదాలను నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేస్ బాయి, సర్వేయర్ శ్రీకాంత్, GPO నాగరాజు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar